112) మోహన

ప|| తలచిన దేహము నిలువదు తా నను దలచునో తలచడో |
వలనుగ జెలి మాటలు విని వచ్చీనో రాడో ||

చ|| శిరసున నంటిన పునుగిటు చెక్కుల జారెడి ననుచును |
ఉరవిడి దివియుచు గొన గోరూదిన చందములు |
మురిపెపు మొలనూళ్ళపై మొగవుల సొబగులు చూచుచు |
నరుదుగ గరమున నక్కడ నంటెడి యాసలును ||

చ|| చెనకుల వీడెపు రసమిదె సెలవుల జెదరెడి ననుచును |
నునుపగు గోళ్ళ వాతెర నొక్కిన చందములు |
పెనగొను ముత్యపు సరముల పెక్కువ దీర్చెద ననుచును |
చనవున జనుగవపై జే చాచిన చందములు ||

చ|| వుద్దపు నడపుల లోపల నొయ్యన పాదము జారిన |
నొద్దికతో నునుగౌగిట నొరసిన చందములు |
నిద్దపు దిరువేంకటగిరి నిలయుడు నను దనకౌగిట |
నద్దిన కస్తురి చెమటల నలమిన చందములు ||